క్లుప్తంగా

అవార్డుల అందజేత



మహబూబాబాద్ రూరల్: శివసత్తుల అభివృద్ధికి, సమాజానికి తమవంతు సేవలు అందించినందుకుగాను బహుజన పూజారుల, శివశక్తుల సేవా సమితి రథసారథి, వ్యవస్థాపక అధ్యక్షుడు ధరంసోత్ బాబురావు, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీమల కోటేశ్వరికి కాశోజీ నారాయణ సేవా పురస్కార్, స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులను బుధవారం హైదరాబాద్‌లో అందజేశారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన



మహబూబాబాద్ అర్బన్: సైబర్ క్రైమ్ మాధ్యమాల ద్వారా వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయకుండా ఉంటే సైబర్ క్రైమ్‌ల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు అని ఎస్పై మురళీధర్‌రాజ్ అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో సైబర్ క్రైమ్, మహిళ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌండ్ సిస్టం బహూకరణ



కొత్తగూడ: మండలంలోని పొగుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ మహబూబాబాద్ వారు రూ.25వేల విలువ గల సౌండ్ సిస్టంను బహుమతిగా బుధవారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు రవీందర్, అశోక్‌రెడ్డి, హెచ్ఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పనులు చేయకుండానే బిల్లులు డ్రా

నెల్లికుదురు: సైడు కాల్వ నిర్మాణ పనులు చేయకుండానే లక్షల రూపాయల బిల్లులు డ్రా చేశారని సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య, ఉప సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ ఆరోపించారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో సైడ్ కాల్వ పనులు చేయకుండా బిల్లులు డ్రా చేసిన స్థలాన్ని బుధవారం పరిశీలించి మాట్లాడారు. పనులు పూర్తి చేయకుండానే బిల్లులు డ్రా చేసిన వ్యక్తి, అతనికి సహకరించిన అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు మురళి, సోమయ్య అజీమ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయం

నర్సింహులపేట: అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని బుధవారం మండల కేంద్రంలోని న్యూ శబరి వైన్స్ ఎదుట పలువురు ఆందోళన చేశారు. ఇక్కడ ఉన్న రెండు షాపులు సిండికేటుగా మారి అధిక ధరలకు అమ్ముతున్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ శ్రీనివాసును వివరణ కోరగా.. కౌంటర్‌పై అధిక ధరలకు అమ్మడం అవాస్తవమని, షాపులో పని చేసే వారు, తండావాసులు ఘర్షణ పడ్డారని, దీనిపై విచారణ జరిపి వాస్తవమని తేలితే చర్యలు తీసుకుంటామన్నారు.

విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

గార్ల: పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ అన్నారు. బుధవారం మండలం లోని చిన్నకిష్టాపురం గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈ.రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ శంకర్, హరికిషన్, భిక్షపతి, మంగీలాల్, అశోక్, బిక్యా, పంచాయతీ కార్యదర్శి సరిత, మాన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి మహిళా దినోత్సవ వారోత్సవాలు

మహబూబాబాద్ అర్బన్: నేటినుంచి జరిగే అంతర్జాతీయ మహిళ దినోత్సవ వారోత్సవాలను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన అనసూయ్య పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడారు. మహిళా దినోత్సవ వారోత్సవాలు జయప్రదానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, రజిత, కవిత, దర్గ, రమణమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



మహబూబాబాద్: ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



మరిపెడ: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



గూడూరు: మానవహారం చేపడుతున్న అంగన్‌వాడీ టీచర్లు

మహబూబాబాద్: అంగన్‌వాడీ టీచర్లకు కనీసం వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.నాగన్న, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా నాయకుడు స్నేహబిందు డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గారావు, సుజాత, శివకుమారి, సరోజన సలీమా, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

గూడూరు: కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచనలను తిప్పికొడుతూ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడదామని అంగన్‌వాడీ ఉద్యోగులు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి, ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తిరుపతమ్మ, రఫియాబేగం, స్వరూపరాణి, సరస్వతి, పద్మ, విజయ, షహిదాబేగం, సమ్మక్క, దుర్గాభవాని, అనిత, పారిజాతం, రజని, భారతి, స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

తొర్రూరు: అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఇస్సంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. నిరసనలో భాగంగా బస్టాండ్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు స్వరూప, సుకన్య, యాకలక్ష్మి, పద్మారాణి, శైలజ, సరస్వతి, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ: మరిపెడ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మరిపెడ, నర్సింహులపేట మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

డోర్నకల్: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ డోర్నకల్, గార్ల మండల నాయకులు దాసరి మల్లేశం, కందునూరి శ్రీను డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. బుధవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ నుంచి ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ధర్నా చేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్, సరోజ, నీలాదేవి, పద్మ, విక్టోరియా, ఇందిర, విజయ, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నవీన్

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 25నుంచి బయ్యారం మండల కేంద్రం నుంచి ప్రారంభం కానున్న సీపీఐ పాదయాత్ర బహిరంగ సభను కార్మికులంతా హాజరై విజయవంతం చేయాలని అఖిల (ఏఐటీయూసీ) భారత ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో బుధవారం వారు మాట్లాడుతూ.. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీల కోసం ఈ పాద యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. మార్చి 26 తేదీన మానుకోట జిల్లా కేంద్రానికి పాదయాత్ర చేరుకుంటుందని, ఏప్రిల్ 5వతేదీన ముగింపు సభ వరంగల్‌లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, పాషా, సత్యం, వెంకన్న, నాగేష్, శేఖర్, రమణ, మహ్మద్.శ్రీను, యాకమ్మ, రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

విషజ్వరంతో మహిళ మృతి

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన ప్రతాపని మాధవి (48) వారం రోజులుగా జ్వరం భారీన పడి హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ క్రమంలో ఎర్ర రక్తకణాలు పూర్తిగా క్షీణించిపోయి బుధవారం ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

మహబూబాబాద్ రూరల్: ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయి ఒకరికి తీవ్ర గాయాలు కాగా, ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం జిల్లాలోని మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామ శివారు భూక్యతండాకు చెందిన భూక్య రవికుమార్, కుమార్తెలు సావిత్రి, యజ్ఞేశ్వరి ద్విచక్రవాహనంపై కేసముద్రం వైపు వెళ్తున్నారు. వారు కేసముద్రం మండల కేంద్రంలో గల టీటీడబ్ల్యూఆర్ ఎస్‌కు వెళ్లాల్సి ఉండగా వారి ద్విచక్రవాహనం ఈదులపూసపల్లి గ్రామానికి చేరుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి పడిపోయింది. ఈ సంఘటనలో రవికుమార్‌కు తీవ్ర గాయాలు కాగా సావిత్రి, యజ్ఞేశ్వరికి స్వల్ప గాయాయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని తమ ద్విచక్ర వాహనాలపై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. రవికుమార్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు.

కారు బోల్తా.. నలుగురికి గాయాలు

నర్సింహులపేట: మండలంలోని పెద్దనాగారం శివారు గొపాతండా సమీపంలో వరంగల్–ఖమ్మం హైవేపై బుధవారం అదుపు తప్పి కారు బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు.

ఎండుతున్న పంటలకు నీళ్లు అందించాలి



ఎండుతున్న మొక్కజొన్న చేనులో నిరసన తెలుపుతున్న రైతులు

కేసముద్రం: ఎస్సారెస్పీ కాల్వకు తూము ఏర్పాటు చేసి, ఎండుతున్న పంటలను నీళ్లు అందించి, రైతులను ఆదుకోవాలంటూ బుధవారం మండలంలోని కల్వల గ్రామంలోని డీబీఎం–48 ఎస్సారెస్పీ కాల్వ వద్ద సీపీఎం గ్రామకమిటీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు యాకుబ్‌రెడ్డి, శ్రీశైలం ఎండుతున్న పంటలను పరిశీలించారు. ఏఈ శివకుమార్‌తో మాట్లాడి సమస్యను వివరించారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి ఉప్పలయ్య, రైతులు శ్రీనివాస్, యాలాద్రి, బాలక్రిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

కురవి: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి అయ్యే ఖర్చు కోసం రూ.1000 అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోరెడ్డి రాంరెడ్డి, ఎంపీటీసీ పోతుగంటి వెంకన్న, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ పోతుగంటి సైదులు పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని చాప్లాతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ పాండునాయక్ ప్రారంభించారు. మాధవి, మోహన్, కృష్ణ, సేట్రాం పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కేసముద్రంలో..



దంతాలపల్లిలో..

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం నిరంజన్, గాదె వేలాంగిని మేరి పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలం కుమ్మరికుంట్ల గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రాధానోపాధ్యాయులు చంద్రమౌళి విద్యార్థులకు స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీనువాస్, మధు, వెంకన్న పాల్గొన్నారు.

విగ్రహం కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి



మాట్లాడుతున్న సోమేశ్వర్‌రావు

తొర్రూరు: సంక్షేమ పాలన అందించి ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ.. పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో నెలకొల్పిన వైఎస్సార్ విగ్రహాన్ని కూల్చడం అప్రజాస్వామికమన్నారు. ప్రజలకు పాలనను చేరువ చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని తీసేసినంత మాత్రాన ప్రజల గుండెల్లో ఆ నేతను తీసివేయలేరన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, అచ్చిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి



గార్ల: మాట్లాడుతున్న కృష్ణగౌడ్

గార్ల: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగసభ రాళ్లు, కొడిగుడ్లతో దాడిచేసిన దుండగులను పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాదయాత్రను ఏశక్తి ఆపలేదని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్, బిక్షపతి, శ్రీనివాస్‌యాదవ్, నగేష్, మోహన్, రాము, అస్మత్, తదితరులు పాల్గొన్నారు.

దాడి ప్రయత్నం సిగ్గుమాలిన చర్య

మహబూబాబాద్ రూరల్: భూపాలపల్లి నియోజకవర్గంలో హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి మీద ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి దాడి చేయించాలని చేసిన ప్రయత్నం సిగ్గు మాలిన పిరికిపంద చర్య అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లడుతూ.. రమణారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు.

చర్య తీసుకోవాలి

చిన్నగూడూరు: బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్తపై దాడి చేశారంటూ బుధవారం మండల కేంద్రంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు రాధాబాయ్, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడారు. దాడి చేసిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు కిరణ్, సుధాకర్, మోహన్, వెంకన్న తదితరులు ఉన్నారు.

బయ్యారం: జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటించిన రేవంత్‌రెడ్డి లక్ష్యంగా అధికార పార్టీకి చెందిన వారు దాడులకు దిగటం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాణోత్ రామునాయక్ అన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉపాధిహామీ పనులు ప్రారంభం

కేసముద్రం: మండల కేంద్రంలోని జమలాపురంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ రమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'చలో వరంగల్'కు తరలిరావాలి

మరిపెడ రూరల్: ఇటీవల మృతి చెందిన పీజీ మెడికల్ విద్యార్థిని ధరావత్ ప్రీతి కేసు విషయంపై వరంగల్ పోలీస్ ఉన్నతాధికారులను కలిసి విషయం తెలుసుకునేందుకు ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని లంబాడీల ఐక్య వేదిక (లైవ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త గుగులోతు రమేష్‌నాయక్ బుధవారం ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మహబూబాబాద్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మానుకోట మండలంలోని అయోధ్య గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వెంకటేష్ బుధవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమక్షంలో పార్టీలో చేరారు.

భూఆక్రమణకు కుట్ర

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం శివారులో ఆరు ఎకరాల భూమిని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి ఆక్రమించుకునే కుట్ర చేస్తున్నాడని గిరిజన రైతు బోడ రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ అనుచరులు తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. రెవెన్యూ అధికారులు ఆవిషయంలో విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బొడ్రాయి వేడుకలు



డోర్నకల్: మండలంలోని గొల్లచర్లలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పూజల్లో పాల్గొన్న సుమారు 20జంటల దంపతులచే ప్రత్యేక పూజలు, యాగశాల ప్రవేశం, హోమాలు, విగ్రహాల ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

యాసంగి పంటలసాగుపై అవగాహన

బయ్యారం: మండలంలోని కంబాలపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో యాసంగిలో సాగు చేస్తున్న పలు పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై బుధవారం ఏఓ రాంజీ రైతువేదికలో రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఆర్ఎస్ఎస్ గ్రామ కోఆర్డినేటర్ లక్ష్మణ్‌రావు, ఏఈఓ ప్రవళిక పాల్గొన్నారు.

భగవాన్ శ్రీసత్యసాయి పాదుకా పూజ

మహబూబాబాద్ రూరల్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త భోనగిరి లక్ష్మీనారాయణ జయలక్ష్మి దంపతుల ఇంట్లో ప్రత్యేక సాయి భజన, శ్రీ సత్యసాయి పాదుకాపూజ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ బొడ్ల రామకృష్ణ, జిల్లా యువ సమన్వయకర్త నాగేంద్ర ప్రదీప్, ట్రస్ట్ చైర్మన్ వందనం కమల్ కుమార్, ప్రధాన కార్యదర్శి చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

దంతాలపల్లి: ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో సీసీ రోడ్లకు మహర్దశ పట్టిందని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం 7వ వార్డులో ఉపాధి హామీ నిధులు రూ.5లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఓలాద్రి ఉమా మల్లారెడ్డి, ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్, మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సన్మానం

నెల్లికుదురు: స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఆఫీసు సబార్డినేట్ కె.వీరసోమయ్య దంపతులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న వీర సోమయ్య దంపతులను ఎంఈఓ గుగులోతు రాము అధ్యక్షతన పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరిరెడ్డి, హెచ్ఎం ఖలీద్ అహ్మద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు యుగేందర్ పాల్గొన్నారు.

సమాజ మార్పు కోసం పోరాడాలి

బయ్యారం: సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు అమరవీరులు చూపిన దారిలో నేటి యువత సమాజమార్పునకు పోరాడాలని పీవైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సక్రు, జిల్లా అధ్యక్షుడు పాపయ్య అన్నారు. మండలంలోని బాలాజీపేటలో బుధవారం నిర్వహించిన పీవైఎల్ మండల నిర్మాణ జనరల్ బాడీ సమావేశంను ఉద్దేశించి వారు మాట్లాడారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్, సురేష్, అన్వేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ



కురవి: సీరోలు మండల కేంద్రానికి మాజీ ఎమ్మెల్సీ వెడవెల్లి వెంకటరెడ్డి బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంకను కలిసి బోకే అందచేసి శాలువాతో సత్కరించాడు. నూతనంగా ఏర్పడిన సీరోలు మండల కేంద్రానికి ప్రభుత్వ భవనాలు, డబుల్ రోడ్డు నిర్మాణం, బస్సు సౌకర్యం కల్పించాల కోరారు.

నేడు మండల సభ

పెద్దవంగర: మండల సభకు అధికారులు, ప్రజాప్రతినిధులు నేడు నిర్వహించే మండల సభకు తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

మహబూబాబాద్ అర్బన్: పేదలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత బజారులో పేదలు వేసుకున్న గుడిసెలను బుధవారం అజయ్‌సారథిరెడ్డి సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, నవీన్, వెంకన్న, శ్రావణ్, చిరంజీవి, మల్లయ్య పాల్గొన్నారు.

పరామర్శ..

కేసముద్రం: ఇనుగుర్తి మండలం చీన్యాతండాజీపీలో చీన్యానాయక్ అనే వృద్ధుడు మృతి చెందగా బుధవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా నేత డాక్టర్ మురళీనాయక్ తండాను సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి సంతాపం తెలిపారు. పీసీసీ సభ్యుడు దస్రూనాయక్, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని లూయిబ్రెయిల్ వికలాంగుల కాలనీలో బుధవారం మాదిగ అమరుల చిత్రపటానికి ఎమ్మెస్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ పీరయ్య మాదిగ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎండీ రజియా, రేణుక, ఎమ్మార్పీఎస్ జిల్లా జిల్లా కోకన్వీనర్ ప్రవీణ్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న పాల్గొన్నారు.

కొత్తగూడ: ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయాలను సాధిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మిడుతపల్లి యాకయ్య అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శంకర్, ప్రేమ్‌సాగర్, రవి, ప్రిన్స్, నాగలక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొని అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జ్ మంద యాకమల్లు అన్నారు. ఉదయ్, సాయికుమార్, ప్రేమ, కుమార్, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని, డిమాండ్ చేస్తూ అసువులు బాసిన మీ త్యాగాల సాక్షిగా వర్గీకరణ సాధిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఈమేరకు అమరులకు ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో నాయకులు స్వామిమాదిగ, రామకృష్ణ, రంగన్న పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని మంద యాకమల్లు మాదిగా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, అనిల్, నవీన్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ



గార్ల: మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బుధవారం గార్ల నెహ్రూసెంటర్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాప్రతినిధులు, యువకుల ఆధ్వర్యంలో భారీగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యుడు రాజ్‌కుమార్ జాదవ్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, సక్రు, జెడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.